# నమ్మకస్తుడు

## 1

రాత్రి భోజనంచేసి ఆఫీసుగదిలోకి వచ్చే సరికి గడియారం సరిగా ఎనిమిదిగంటలు కొట్టింది. పంకా వేసుకుని కుర్చీని టేబుల్ ముందుకి లాక్కుని సావకాశంగా కూర్చున్నాను. డా॥ రామారావు తను కట్టబోయే యింటికి ప్లాను తయారు చెయ్యమని కోరగా కోరగా యిప్పటికైనా శ్రద్ధ కలిగింది. పంకా క్రింద గాలి సుళ్లు తిరుగుతూ పల్చబడి పోతూంది. మెదడులో ఏవేవో ఆలోచనలు రూపొంది మాసిపోతున్నాయి. డాక్టరు రామారావులాటి పెద్ద హోదాకలిగిన వ్యక్తి యింటికి ఉండవలసిన హంగుల నన్నిటినీ అంచనా వేసుకుంటున్నాను. ఒక డ్రాయింగు రూమూ, మేడమీదా క్రిందా కలిపి ఎనిమిదో, తొమ్మిదో గదులూ, వసారా—యివన్నీ వుండాలికదా? వంటయిల్లూ, పెరటిల్లూ, బాత్ రూమూ—సరేసరి. తరువాత గన్ రూమూ, ఆఫీసురూమూ వుండితీరాలి. ఇంటిముందుకు విశాలమయిన పోర్టికో తీసుకువచ్చి, కాంపౌండులో ఎడంచేతివైపు గ్యారేజికి స్థలం వదిలిపెట్టాలి.

అసలు డాక్టరుకి యిల్లుకట్టాలనే అభిప్రాయం మొదట్లో లేదు. కాని వకీలు గోపాలంగారి మేడ కొనాలనే గాఢమయిన వాంఛమాత్రం వుండేది. నిజం చెప్పాలంటే ఆ మేడ కొనాలనే అభిప్రాయం మొదట్లో డాక్టరుగారి తండ్రికి కలిగింది. వాస్తుశాస్త్రంలో చెప్పబడిన విధుల నన్నిటినీ, తు. చ. తప్పకుండా అనుసరిస్తూ కట్టబడిందనీ, చాలా శుభప్రదమయిన యిల్లనీ ఆయన అభిప్రాయం. ఈ విషయంలో ఆయనను కదలేస్తే కావలసినన్ని ఉదాహరణలు చెప్తారు. ఆ యిల్లంటే ఆయనకు చాలాగురి. తండ్రి కోరికను నెరవేర్చాలనే భక్తి భావంతో నైతేనేమి, తనకూ ఓ స్వంత యిల్లుంటే బాగుంటుందనే ఆశవల్ల నైతేనేమి, డాక్టరు రామారావు గోపాలంతో ఆ విషయం ప్రస్తావించి చూశాడు. కాని, గోపాలం 'ససేమిరా' ఆ యిల్లు అమ్మకానికి పెట్టనన్నాడు. నిజానికైతే, గోపాలం యిల్లు అమ్మే ఉద్దేశ్యంతోనే వున్నాడు. బేరం కాళ్లదగ్గర కొచ్చినా డాక్టరుకి గోపాలం యిల్లు అమ్మడానికి అంగీకరించక పోవడం ఎందుకో చెప్పాలంటే అది వేరే కథ—


రామారావు కుటుంబానికీ, గోపాలం కుటుంబానికీ వాళ్ళ తాతలకాలంనుండీ వైషమ్యా లుంటున్నాయి. తరాలుమారినా వైషమ్యాలు మాత్రం సమసిపోలేదు. బాహ్య ప్రవర్తనలో రామారావూ, గోపాలం విరోధుల్లా కనబడకపోయినా, అంతర్యంలో మాత్రం ద్వేషం అంతరించకుండా నెమరు వేసుకుంటూనే వున్నారు. అందుకనే మంచి ధరయిస్తానన్నా గోపాలం రామారావుకి యిల్లు అమ్మడానికి ఒప్పుకో లేదు. ఇదొక విధంగా కక్ష తీర్చుకోవడమేననే ఆత్మసంతృప్తి గోపాలానికి కలిగింది. దాంతో ఆ యిల్లే కొనాలనే పట్టుదల జాస్తీ అయినా కొనలేక పోయాననే అసంతృప్తితో పడ్డాడు, రామారావు. అప్పటికీ రెండు మూడుసార్లు డొంక తిరుగుడుగా ప్రయత్నించాడు. కాని లాభం లేక పోయింది. వకీలు యిలు అమ్మనూ లేదు, డాక్టరు కొననూ లేదు. కాని కొంతకాలంగా వాళ్ళ మనసుల్లో నివురు గప్పుకొనిఉన్న విద్వేషాగ్ని యీ రూపేణా మళ్ళా ప్రజ్వలించింది. చివరకు రామారావు విసిగి, వేసారి, ఆ యిల్లు కొనాలనే ఆశ పూర్తిగా వదులుకొన్నాడు. తర్వాత, తను వేరే యిల్లు కట్టుకోవాలనే ఉద్దేశ్యానికి వచ్చాడు. తను కట్టబోయే యింటికి నన్ను ప్లాను తయారుచేసి పెట్టమని కోరాడు.

'చూశావూ, బ్రదర్! ప్లాను ఎలా వుండాలంటే—నీకు చెప్ప నక్కర లేదనుకో—మనం కట్టించిన యిల్లు చూసి ఆ గోపాలం కళ్ళు తిరిగి పోవాలన్న మాట! తెలుసా? నీ ఇంజనీరింగ్ నేర్పు అంతా యిప్పుడు చూపించాలి.' అని హెచ్చరించాడు, నెల రోజుల క్రితం.

'చూడు. తాజ్ మహల్ లాటి యిల్లు కట్టింపిస్తా నీచేత' అన్నాను.

'ఏమో, నీ ప్లాన్ ప్రకారం కట్టినయిల్లు తాజ్ మహల్ లాగే వుంటుందో, కుతుబ్ మినార్ లాగే వుంటుందో, చూద్దాంగా' ఇద్దరం నవ్వుకున్నాము.

'సరే. త్వరగా ప్లాన్ తయారుచేసి బ్లూ ప్రింట్లు పంపు. మేడకట్టడం మొదలు

# ★ నమ్మకస్తుడు ★

పెడదాం' అన్నాడు. ఇది పెల్లాళ్ళ క్రితం జరిగిన విషయం.

రెండురోజుల క్రితం రామారావు మళ్ళా వచ్చి, శంకుస్థాపనకు ముహూర్తం పెట్టు కున్నట్లూ, వెంటనే ప్లాన్ తయారుచేసి పెట్టమనీ మళ్ళీ హెచ్చరించాడు. రామారావు అన్నిసార్లు హెచ్చరిస్తూన్నా, బద్ధకించి ఆలస్యం చెయ్యడం స్నేహధర్మానికి విరుద్ధమని సాధ్యమయినంత త్వరలో ప్లాను తయారు చెయ్యడానికి నిశ్చయించుకున్నా. అందుకనే తీరుబడి చేసుకుని కూర్చున్నా, పని పూర్తిచెయ్యడానికి ప్లాను పూర్తి అయింది. మర్నాడు బ్లూప్రింట్స్ తీసే పని పూర్తిఅయి నట్టే. బద్ధకంగా ఆవులించి, వెనక్కు చేతులు విరిచి గడియారంవంక చూశాను. పావు తక్కువ పన్నెండయింది. పూర్తయిన కాగితాలు డ్రాయర్లో పడేసి, లైటార్పి, మంచంమీద నడుం వాల్చేను.

## 2

దబదబ తలుపుమీద బాదుతూన్న చప్పుడుతో తెలివి వచ్చింది. ఆ శబ్దంతోపాటు 'ఇంజనీరుగారూ!' అనే పిలుపు. సాధారణంగా నాకోసం అర్ధరాత్రి వేళ ఆగంతకు లుండరు. కళ్ళు నులుపుకుంటూ లేచి దీపం వేసి తలుపు తీశాను. ఎదురుగా సుబ్బారావు నిల్చొని వున్నాడు.

'ఏమోయ్! ఇంత రాత్రివేళ వచ్చావు?' అన్నా.

'అర్జంటుగా మూడువేల రూపాయలు అవసరం వచ్చిందండీ!'

'ఏమిటి, అంత అర్జంటు?'

'గోపాలంగారి యిల్లు అమ్మకానికి వచ్చింది.'

'అయితే మూడు వేలేం సరిపోతాయి? ఎంత లేదన్నా నలభై వేలకి తక్కువ చెయ్యరే ఆ యిల్లు.'

'ముప్పై అయిదు వేలకి బేరం సెటిల్ చేసి మిగిలిన డబ్బు సమకూర్చానండీ మూడు వేల రూపాయలుమాత్రం తక్కువ వచ్చాయి. ఆ యిల్లు డాకరుగారికి కొనడానికి ఏర్పాటు



# మీ ఉద్యోగమేమి?


వ్యాపారియా, గ్రామసామానులు తయారు చేయు వారా...ఎలెక్ట్రీషియనా., మెకానిక్కా...హాబీయిస్టా?

అయితే మీ కత్యవసరమైనది 'ఉల్ఫుకబ్బు'—దృఢమైన, శక్తివంతమైన, ఇంతకు ముందు ఎన్నడు లభించని మీ శక్తికి తగిన ఖరీదులో దొరకు ¼ అం. ఎలెక్ట్రిక్ డ్రిల్లు

'ఉల్ఫుకబ్బు' డ్రిల్లుతో ప్రారంభించి మీ కర్మాగారమును ఇతర విద్యుచ్ఛక్తిచే పనిచేయు పనిముట్లతో నింపుడు.

'ఉల్ఫుకబ్బు.' డ్రిల్లింగ్, పాలిషింగ్, సాయింగ్, మరియు చేతి పనిముట్లతో చేయుట వలన కలుగు అలసట, ఇబ్బకులను లేక చేయుచున్నది. అది బహు వ్యాపకమైనది, తేలికైనది మరియు ఉపయోగించుటకు సులభమైనది. మీరు తక్కువ శ్రమతో ఎక్కువ ఫలము పొంద గలరు.



రాలీస్ ఇండియా లిమిటెడ్.

320, లింగిచెట్టి స్ట్రీట్, మదరాసు. బొంబాయి • కలకత్తా • ఢిల్లీ.

చేశాను. వ్రాత కోతలన్నీ జరిగిపోయాయి. ఆ యిల్లు కొనడానికి ఇంకా కొందరు ప్రయత్నిస్తున్నారని తెలిసింది. రేపు రిజిస్ట్రేషను జరక్కపోతే ఆ యిల్లు మన చెయ్యిదాటి పోతుంది. డాక్టరుగారు రాగానే మీ సొమ్ము వాపసు చేసేస్తాను.' గబగబా చెప్పుకు పోతున్నాడు. అతడు చెప్పేది నిజమన్నట్లు గడియారం ఒంటిగంట కొట్టింది.

'డాక్టరుగారు ఊళ్లో లేరేమిటి?' అన్నా.

'లేరండి. మద్రాసు వెళ్లారు. రెండు రోజులవరకూ రారు.'

'సరే, రేపు మధ్యాహ్నం కదా రిజిస్ట్రేషను కావలసింది. చూద్దాం లే. ఉదయానే ఓ సారి రా!' అన్నాను.

'ఆ యిల్లు డాక్టరుగారి కొరకు కొంటున్నామనే విషయం మాత్రం రహస్యంగా వుంచాలండీ. లేకపోతే వకీలుగారు ఆ ఇల్లు అమ్మకమే మానుకుంటారు,' అంటూ సుబ్బారావు సెలవు తీసుకుని వెళ్లిపోయాడు.

ఇనప్పెట్టెలో అతనడిగిన డబ్బు సిద్ధముగానే వుంది. అయినా యివ్వడమా, మానడమా అని తటపటాయించేను. ఇల్లు డాక్టరుగారి పేర రహస్యంగా ఎలా కొంటాడు? డాక్టరుగారు ఊళ్ళో లేని సమయం చూసి ఆయనకు తెలియకుండా అప్పు అడుగుతున్నాడంటే అందులో ఎంతవరకూ నిజం ఉంది? మిగిలిన సొమ్ము ఎలా సంపాదించాడు? ఆలోచన కందకుండావున్నాయి ఈ విషయాలు. నాకు తెలిసినంత వరకూ సుబ్బారావు నమ్మకస్తుడే. ఐనా ఈ సందర్భంలో కొంచెం ఆలోచించుకుని మరీ డబ్బు ఇవ్వాలనుకొన్నాను. తలుపు వేసుకొని దీపం ఆర్పి పడుకున్నాను. ఒకసారి నిద్ర తేలిపోవడం వలన మళ్లీ సరీగా నిద్ర పటలేదు. సుబ్బారావునీ, అతని నిజాయితీనిగూర్చిన ఆలోచనలే మనసులో మెదలడం మొదలుపెట్టేయి—

1950 వ సంవత్సరం, ఫిబ్రవరి నెల నాకు ఆరోజు బాగా జ్ఞాపకంవుంది. అప్పుడే ఆఫీసునుండి యింటికివచ్చి స్నానంచేసి కూర్చున్నాను. సుబ్బారావు గుమ్మంలో నిల్చుని నా దృష్టి 'అటు మళ్లగానే నమస్కారం చేశాడు.

'ఎవరూ?' అన్నా, భ్రూకుటిని కుంచించి.

'ఒక అభాగ్యుణ్ని!'

'అయితే ఎందుకిలా వచ్చావు?' అన్నట్లు చూశాను.

అతనొకసారి నావైపు దీనంగా చూసి చెప్పడం మొదలుపెట్టేడు—

మాది మొదటినుండీ చేతికీ నోటికీ అందని కుటుంబమండి. అయినప్పటికీ నేను నానా బాధలూపడి చదువుకుని స్కూల్ ఫైనల్ ప్యాసయ్యాను. ఇక పైకి చదవడానికిస్తోమతు లేదు; యింకనైనా వృద్ధులయిన తల్లిదండ్రుల్ని ఆదుకోకపోవడం భావ్యము కాదు. నేనేదో నౌకరీచేసి నాలుగురాళ్లు సంపాదిస్తే, సుఖపడదామని కాసుకొని కూర్చున్నారు, నా తల్లిదండ్రులు. నాదెంత దురదృష్ట జాతకమో కాని ఎక్కడికివెళ్లినా చుక్కఎదురే అవుతూంది. తమరేదయినా నౌకరి చూపిస్తే ఆ జన్మాంతం కృతజ్ఞుణ్నయి వుంటాను."

పది పదిహేను రోజులుగా సంస్కార విహీనమయిన గడ్డమూ, లోతుకుపోయిన కళ్ళూ, బిగుసెక్కి ముఖంమీద పడుతూన్న ముంగురులూ, మాటల్లోని మంద్రతా అతడు మనసులోపడే మథనను వర్ణించి చాటుతున్నాయి. అతని ప్రవర్తనలోని అణకువ నన్ను ముగ్ధుణ్ని చేసింది. సహాయానికి అర్హుడనిపించింది. అయితే అతని కివ్వవలసిన ఉద్యోగాలేవీ నాదగ్గర ఖాళీగాలేవు అతని ముఖంలోనిఏదో అనిర్వచనీయమయిన కళ నన్ను లోబరచుకొని ఎలాగైనా అతనికి సహాయపడమని ప్రేరేపిసోంది.

'నా పేరేమిటీ?' అన్నా

చెప్పాడు.

'నువ్వు నా దగ్గరకొచ్చిన వేళా విశేషమేమిటో కాని, నీకు సహాయం చెయ్యమని నా అంతరాత్మ ఆదేశిస్తోంది. కాని మా ఆఫీసులో ప్రస్తుతం ఖాళీలేమీ లేవు."

అతను మౌనంగా దూరంగా శూన్యంలోకి చూస్తున్నాడు.

'అయినా మరోకవిధంగా ప్రయత్నించు. నీకొక ఉత్తరం యిస్తాను. అది తీసుకెళ్లి డాక్టరు రామారావుగారి చేతికియ్యి ఆయనేదయినా సహాయం చెయ్యవచ్చును.

అతని కళ్ళు కృతజ్ఞతతో మెరిశాయి.

వెంటనే కాగితం కలం తీసుకుని డాక్టరు రామారావుకి సుబ్బారావుని గురించి సిఫారసుచేస్తూ ఉత్తరంవ్రాసి కవరులో పెట్టి అతని కిచ్చాను. అతను సంతోషంతో నమస్కారంచేసి, శెలవు తీసుకొని వెళ్లిపోయాడు.

మర్నాడు ఉదయాన్నే సుబ్బారావు వచ్చి డాక్టరు దగర తను గుమాస్తాగా చేరబోతున్నట్లు చెప్పేడు. డాక్టరు గారికి గుమాస్తా అవసరం ఏమీలేకపోయినా నా మాట తీసెయ్యలేక తనకు ఉద్యోగం చూపించారుట! అంతా విని రామారావుకి నాయందుండే మిత్రభావానికి సంతోషించాను.


'అరవై రూపాయలు జీతమండీ!' అన్నాడు సుబ్బారావు.

శుభం. నమ్మకంగా పనిచేసి నా గౌరవం నిలబెట్టు' అన్నా.

అతను శెలవు తీసుకుని వెళ్ళిపోయాడు.

* * *

సుబ్బారావు నా దృషిపథంలోకి అలా ప్రవేశించాడు. సంవత్సరం తిరిగేసరికి అతను డాకరుగారి అంతరంగికులలో ముఖ్యుడుగా ఎన్నుకోబడ్డాడు. ఎంత కాలంనుంచో డాక్టరు రామారావుదగర పని చేస్తూన్న

# నమ్మకస్తుడు

కంపౌండరు సాధించలేని యజమాని ప్రేమనూ, ఆదరణనూ సుబ్బారావు యీ ఒక్క సంవత్సరంలోనూ సంపాదించ గలిగాడు! నిజమే, అతని దైనందిన జీవితంలోని నిజాయితీ, లోపరహితమయిన ప్రవర్తనా యజమాని మనస్సును ఆకర్షించి, ఆయన దృష్టిలో ఒక విశిష్ట స్థానాన్ని అతనికిచ్చే యంటే ఆశ్చర్యపడవలసిన పనిలేదు. డాక్టరు గారి యినప్పెట్టె తాళాలు ఎప్పుడూ సుబ్బారావు దగ్గరే వుండేవంటే డాక్టరు అతని ఋజుప్రవర్తనా, నిజాయితీలమీద ఎంత గురి వుందో తెలుస్తుంది. పేషెంట్సుదగ్గర డబ్బు వసూలు చెయ్యడం దగరనుండి, డాక్టరుగారి యింటిలో చీపురుపుల్ల కావలసినా తేవడం వరకూ సుబ్బారావు చేతిమీద జరగవలసినదే! డాక్టరు రామారావుని ఒకటీ రెండు సార్లు అతని భార్య ఏవో అవసరాలకు డబ్బు అడుగుతే అతను చెప్పిన సమాధానం- 'నాకేం తెలియదే, సుబ్బారావుని అడగరాదూ?' అని.

సుబ్బారావు శీలాన్ని గుణించుకు నేందుకు యింతకన్న వివరణ అనవసరం.-ఇలా నాలో నేనే తరన భర్జన వేసుకుని అత నడిగిన సొమ్ము యివ్వడానికే నిశ్చయించుకున్నాను. డాక్టరుగారి అవసరానికి ఆదుకో గలిగాను నే తృప్తియిగా వుంటుంది.

## 3

ఉదయాన్నే లేచి కాలకృత్యాలు తీర్చుకుని కాఫీ సేవించి సావిట్లో అడుగు పెట్టేసరికి సుబ్బారావు ఎదురుగా నిల్చున్నాడు. 'ఎంతసేపయిందోయ్, వచ్చి?' అని ప్రశ్నించా.

'అరగంటయిందండీ!' అని చెప్పి, నేను చూపిన కుర్చీలో కూర్చున్నాడు.

'అయితే, చూడూ! గోపాలంగారి యిల్లు డాక్టరుగారి పేరునకదూ కొంటానంటున్నావు. ఆయన అమ్మడానికి ఎలా వొప్పుకున్నాడు?"

'డాక్టరుగారి కోరకు—అనే విషయం ఏమాత్రం వాసనతగిలినా ఆయన అమ్మడానికి అంగీకరించరు. అందుచేత మా మేనమామతో కలిసి చిన్న నాటకమాడుతున్నాను."

'నాటకమూ?' అని, 'ఏమిటది?' అన్నట్లు చూశాను.

'అవునండీ, ఆయిల్లు ముందు మా మేనమామపేర పబ్లిగ్గాకొని రిజిస్ట్రేషన్ చేయించడమూ, ఆపైన వెంటనే మా మామయ్య డాక్టరుగారి పేర క్రయచీటీవ్రాసి మళ్ళీ




# ఫ్రూట్ ప్యూరె చేయు క్రొత్త విధానము

1 పౌను పళ్లు (గూస్‌బెర్రి పళ్లు, మామిళ్లు మొదలైనవి.) ¼ పైంట్ బ్రౌన్ అండ్ పాల్సన్ కస్టర్డ్ పొడుతో తయారు చేయబడిన కస్టర్డ్ రుచికోసం చక్కెర ¼ పైంట్ క్రీము.

వీటితో పళ్లగుజ్జును తయారుచేసి ¼ పైంటు నీళ్లు పోసి పలుచగా అగువరకూ ఉడుక బెట్టవలెను దానిని వడపోసి, రుచికోసం చక్కెర చేర్చవలెను చల్లారిన తరువాత, ఈ పళ్లప్యూరెను ¼ పైంటు కస్టర్డ్ పౌడర్ కలుపబడిన ¼ పైంటు క్రీమువేసి బాగా గిలకొట్టవలెను.

## ఆరోగ్యమునకు సులభ సాధనం

పిల్లలందరూ మీగడవంటి, రుచియైన, ఆరోగ్యకరమగు కస్టర్డ్‌ను ఇష్టపడుదురు. అది ఆరోగ్యమును గలిగించు పాలతో నిండియున్నది. బ్రౌన్ అండ్ పాల్సన్ కస్టర్డ్ పౌడర్ శుద్ధమైన కాయగూరలనుండి తయారుచేయబడినట్టిది అని జ్ఞాపకముంచుకోండి. మీరు సరకులను కొనుటకు బజారుకు వెళ్లినప్పుడు, బ్రౌన్ అండ్ పాల్సన్‌చే తయారుచేయబడిన ఇతర రకముల పదార్థములైన – రైస్లీ, పేటెంట్ కార్న్‌ఫ్లవర్, బ్లమాంజ్ కోసం చూడండి.




**ఉచిత** ఉల్లాసకరమైన కొత్త ఫలహారముల పుస్తకము కోసం దిగువ ఫారమ్‌ను పూరించి పంపండి.

ఆంగ్ల, భాషలోనున్న మీ ఉచిత ఫలహారముల పుస్తకమును దయచేసి నాకు పంపుడు.

నా పేరు......................................................

నా చిరునామా..................................................

..............................................................

తపాలాఖర్చుల నిమిత్తం 15 నయాపైసల తపాలాబిళ్లలను నేను ఇందుతో జతపర్చియున్నాను

డిపార్టుమెంట్ APW-3 కార్న్ ప్రాడక్ట్స్ కొ. (ఇండియా) ప్రైవేట్ లి.
పోస్టు బాక్సు నం. 994 బొంబాయి—1



కార్న్ ప్రాడక్ట్స్ కొ., (ఇండియా) ప్రయివేట్ లి.,

ఏజెంట్లు : పారీ అండ్ కొ. లిమిటెడ్.

రిజిస్టరీ చేసి యిల్లు స్వాధీనపరచడమూ — అది ఏర్పాటు. అలాగైతే గోపాలంగారికి మేమాడే నాటకం యొక్క అంతు చిక్కదు. పోతే, స్టాంపులూ వగైరాలలో కొంత సొమ్ము అనవసరంగా ఖర్చుపెట్టాలి. ఆ ఖర్చులకు డబ్బు సర్దుబాటు అవుతుంది లెండి.'

'తీరా అతని పేర రిజిష్టరీ చేసిన తరువాత, మీ మేనమామ మోసం చెయ్యడు కద?'

'అటువంటిదేమీ జరక్కుండా, వాధీ పూచీ.'

'బాగానే వుందనుకో, అయితే తక్కిన సొమ్ము ఎలా జతపరిచావు?' మరొక అనుమానం కూడా వెల్లడిచేశాను.

'డాక్టరుగారి యినప్పెట్టెలో యిరవై వేల నగదువుంది. ఆ యినప్పెట్టె తాళాలు ఎప్పుడూ నాదగ్గరే వుంటాయికదు. ఆయన భార్య నగలన్నీ తాకట్టుపెడితే, పదివేలు వచ్చింది. నా యింట్లో నగలన్నీ మూడు వేల రూపాయలకు అమ్మేశాను. మరొక మూడు వేలిస్తే ముప్ఫయ్యారు వేలు అవుతుంది. ముప్ఫయ్యయిదు వేలు ఇంటి ఖరీదుకూ, పైవెయ్యి ఖర్చులకూ సరిపోతాయి. ఈ విషయం మరొకరికి తెలియనివ్వడం యిష్టం లేక మీ వద్దకు వచ్చాను.'

'తన నగలు తాకట్టు పెట్టడానికి డాక్టరుగారి భార్య అంగీకరించారా?'

'ఆవిడ నన్ను కన్న కొడుకుకన్న మిన్నగా చూసుకొంటున్నారు. నా మాటమీద ఆవిడకు అపరిమితమయిన నమ్మకం వుంది. లవలేశమయినా అనుమానం లేకుండా నగలన్నీ నా చేతిలో వుంచారు. నెల తిరక్కుండా అవన్నీ విడిపించి ఆవిడ ముందుంచుతేనే కాని నాకూ నిద్రపటదు. డాక్టరుగారు ఊరినుండి తిరిగి రాగానే ఆ మాత్రం సొమ్ము సంపాదించి నగలు విడిపించలేకపోము. ఆయన పేరుచెప్తే చాలు, యీ వూళ్ళో నిముషాలమీద డబ్బు పుట్టుతుంది,' ఉద్రేకంగా చెప్పుకుపోతున్నాడు.

నేను యినప్పెట్టెలోనుండి డబ్బుతీసి, మూడు వేల రూపాయలూ లెక్కపెట్టి అతనికిచ్చాను.

ఆ సాయంత్రానికి యిల్లు సుబ్బరావు మేనమామపేర రిజిస్ట్రీష నయిపోయింది.

మూడోనాటికి డాక్టర్ రామారావు వూరినుండి తిరిగి వచ్చాడు. కాస్సేపు బాతాఖానీ వేసి తిరిగి రావచ్చునని ఉద్దేశ్యంతో నేను వాళ్ళ యింటికి వెళ్ళేను. నేను వెళ్ళేసరికే అతనికి విషయం చాలావరకూ తెలిసింది.

'సుబ్బారావు కనబడ్డాడా?' నేనింట్లో అడుగుపెట్టగానే అతను వేసిన ప్రశ్న.

'రెండు రోజు లయింది, కనపడి...' అని చెప్తూనే వున్నాను, యింతలో సుబ్బారావు లోపల అడుగుపెట్టేడు. అతని వెనకనే మరో పెద్ద మనిషికూడా వచ్చి నమస్కారం చేశాడు.

డాక్టరూ, సుబ్బారావూ ఒకరివైపొకరు చూసుకుంటూ అయిదునిముషాలు మౌనంగా ఉండిపోయారు. 'ఏమిటి విశేషం?' అని డాక్టరు అడగనూలేదు, 'ఫలానా' అని సుబ్బారావు చెప్పనూలేదు.

సుబ్బారావుతో వచ్చిన అతని మేనమామ చంకలోనున్న కాగితాలను తీసి డాకరుగారి ముందుంచాడు. రామారావు ఆ కాగితాలన్నింటినీ ఆమూలాగ్రం చదివాక అతనిముఖంలో ఒక దరహాసరేఖ అంకురించింది.

ఆ కాగితాలలో ఒకటి వకీలు గోపాలంగారి వద్దనుండి సుబ్బారావు మేనమామ యిల్లుకొన్నట్లు రిజిస్ట్రీషనయిన దస్తావేజు. రెండవది — అదేయింటిని సుబ్బారావు మేనమామ డాక్టరుగారికి అమ్ముతూన్నట్లు రిజిస్ట్రీషను కావలసిన దస్తావేజు.

డాక్టరు, సుబ్బారావువైపు చూస్తూ, 'ఎంత ధైర్యం చేశావు?' అని గుండె దిటువుకున్నాడు. మళ్ళా నవ్వుతూ, సముచితంగా మంచిపని చేశావు. కొంచెం డబ్బు ఖర్చయితే అయిందికాని, క్షేమయిన పని చేశావు. ఈ అవకాశంపోతే మనకాయిల్లు దక్కకపోను. మరొకరెవరో కొనుక్కొనిపోయివుందురు. నువ్వింత ధైర్యం చెయ్యడం


# అమృతసంజీవినీ మాత్రలు

గర్భిణులు ప్రసవించువరకు సేవించిన సుఖప్రసవము, ఆరోగ్యసంతానము కలుగును. వేవిళ్లు, నిస్త్రాణ, పాలిపోవుట నివారించి ఉత్సాహము, నరముల పటుత్వము కలుగజేయును. వెలకు రు 3.

# ఉదరాంతకి

చంటిబిడ్డల లివర్ స్ప్లీన్ వ్యాధులు సమస్త ఆనాసలు నివారించును. అజీర్ణము, కడుపుబ్బరము, ముక్కుచు విరేచనములుట నివారించి, బలము, రక్తవృది కలిగించును. వెలకు రు 2.

# బాలా జీర్ణవటి

8 సంllలు దాటిన పిల్లలకు తరచు కలుగు అజీర్ణము, కడుపుబ్బరము, నీళ్ళ విరేచనములు తెల్లగా పాలిపోవుట, క్రమముగా కృశించుట హరించి రక్తవృద్ధి, బలము కలిగించును. వెలకు రు 1.


# శతమూలికాది లేహ్యము

ఇది సుఖ మేహ వ్యాధులు, ఎరుపు, తెలుపుమచ్చలు, బగ్గెలుమాన్పి రక్తము వృద్ధిపరచి బలము, నరముల పటుత్వము కలిగించును. స్త్రీలఋతుబాధలు, అమిత నొప్పి నివారించి తప్పక సంతానము కలుగజేయును. లోహ్రాకసింధూరముతో రు. 40 రు 18.

## శ్రీ భుజంగరావైద్యశాల,

తాళ్ళరేవు, తూర్పుగోదావరి.






మీ సౌందర్యమును పెంపొందించుటే గాక..
అన్ని ఋతువులలోను కాపాడును

ప్రత్యేకమైన సువాసనతో కూడినది

చార్మిస్ స్నో

వల్ల నా కోరికా నెరవేరింది, ఆ గోపాలానికి మిడిసిపాటూ తగ్గుతుంది. ఇంతకీ నిన్ను ఎలా అభినందించాలో తెలియకుండా వుంది."

'మీదయవుంటే, అంతే చాలు.' అన్నాడు సుబ్బారావు వినయంగా.

డాక్టరు సుబ్బారావువైపు వాత్సల్యంగా చూశాడు. సమయానికి సహాయంచేసిన సుబ్బారావు మేనమామకు కృతజ్ఞత తెలుపుకున్నాడు. ఆరోజే రెండవ దస్తావేజు డాక్టరుగారిపేర రిజిస్ట్రేషన్ జరిగిపోయింది.

ఇల్లు రిజిస్ట్రేషనయిన యిరవై రోజులకి సుబ్బారావు గృహప్రవేశానికి ముహూర్తం పెట్టించాడు. గృహప్రవేశానికి కావలసిన యేర్పాట్లన్నీ సుబ్బారావు చేతిమీదుగానే జరిగాయని వేరే చెప్పనక్కరలేదు. డాక్టరుగారిదగ్గర మందు పుచ్చుకొన్న మనుష్యుల్లో ఒక్కర్నీ మరిచిపోకుండా సుబ్బారావు శుభలేఖలు పంపించాడు. గృహప్రవేశం మహా వైభవంగా జరిగింది. ఇంతకీ చెప్పవలసిన విశేష మేమిటంటే ఆహూతులు చదివించిన కట్నాల మూలకంగా యిరవై వేల రూపాయల నగదు వచ్చింది. ఆహ్వానాలు పంపడంలో కూడా సుబ్బారావు ఎంత దూరదృష్టి ప్రదర్శించాడో తల్చుకుంటే నాకు ఆశ్చర్యం వేసింది.

కట్నాలవల్ల వచ్చిన డబ్బులో నుండి సుబ్బారావు డాక్టరుగారి భార్య నగలు తాకట్టు విడిపించి ఆవిడకు జాగ్రత్తగా అందచేశాడు. నాకు మూడు వేల రూపాయలూ బాకీ తీర్చాడు. మిగిలినడబ్బు జమా ఖర్చులతో సహా డాక్టరుగారి ముందుంచాడు.

డాక్టరు రామారావు సుబ్బారావు వైపొకసారి ఆప్యాయంగా చూశాడు. "నా పరోక్షంలో యింత సాహసంగా ప్రవర్తించి యీ యింటిని నాకు కొని పెట్టేవు, ఇంత నమ్మకస్తుడవుగా మెలగుతూన్న నీకు ఎలా ప్రత్యుపకారం చెయ్యాలో తెలియడంలేదు. ఇప్పుడు మిగిలిన డబ్బులో ఒక్క దమ్మిడీ కూడా నువ్వు నాకియ్యనవసరంలేదు. అదంతా నువ్వే తీసుకో. ఆ డబ్బుతో నువ్వుకూడా ఒక యిల్లు కట్టించుకొని నన్ను గృహప్రవేశానికి పిలుస్తావని సంతోషిస్తాను. అన్నాడు, డాక్టరు.


సుబ్బారావు కళ్ళు కృతజ్ఞతతో మెరిశాయి ఆనందాశ్రువులతో నిండాయి.

"దారం తెగిన గాలిపటంలాటి నాజీవితానికి ఒక ఆధారం కల్పించిన మీకు యిది ఒక పెద్ద ఉపకారం కాదు. నా బాధ్యతను మించి నే నేమి చెయ్యలేదు" అని అస్పష్టంగా గొణుక్కున్నాడు.

* * *

ఇప్పుడు వకీలు గోపాలంగారు డాక్టరు రామారావు మీద పళ్ళు కొరకడమే కాకుండా గుమాస్తా సుబ్బారావు మీద కూడా పళ్ళు పటపట లాడిస్తున్నాడు. ★


బాగా ఆడా! ఒకే ఒకసారి తోముకుంటే
కాల్గేట్ డెంటల్ క్రీమ్
85% పంతుల వరకు
దంతక్షయం దుర్గంధం కలిగించేక్రిములను తొలిగిస్తుంది!




సత్ఫలితాలకు సర్వదా వాడండి
కాల్గేట్ టూత్ బ్రష్


# న్యూఢిల్లీ లేఖ

(6-వ పేజీ తరువాయి)

నుండి ఉత్తరప్రదేశ్‌కు వలసవచ్చాడు. అరుణాఆసఫాలీ సోదరి ఒకావిడ అలహాబాద్‌లో స్థిరనివాసం ఏర్పాటు చేసుకున్న బెనర్జీ అనే ఒక బెంగాలీని వివాహమాడింది. అరుణ భర్త ఢిల్లీ బారిసర్ కీ॥ శే॥ మహమ్మద్ అసఫాలీ. వీరు కేంద్రమంత్రిగానూ, వాషింగ్టన్‌లో ప్రప్రథమ భారతరాయబారిగానూ, ఆ పిమ్మట ఒరిస్సా గవర్నర్‌గానూ పనిచేశారు. స్విట్జర్లెండులో భారత రాయబారిగా కూడా కొంత కాలంపాటు వ్యవహరించారు. అసఫాలీ మరణానంతరం శ్రీమతి అరుణా ఆసఫాలీ కమ్యూనిస్టుగా మారిపోయిందనే వదంతులు వ్యాపించినవి. ఆ పార్టీనుంచి తిప్పుకున్నదనే వార్తలు కూడా దరిమిలా రాకపోలేదు. ఈ సందర్భంలో కొన్ని విషయాలు స్పష్టంగా తేలవలసివున్నది.

కమ్యూనిస్టుపార్టీతో తనకు ఏవిధమైన సంబంధమూ లేదని శ్రీమతి అరుణా ఆసఫాలీ బహిరంగంగా ప్రకటించింది. ఒకసారి తమపార్టీలో సభ్యులుగా వుండి చీలిపోయేవారిని కమ్యూనిస్టులు ఏమాత్రం ఆదరించరన్నది ప్రత్యక్షానుభవంద్వారా చాలా మందికి తెలిసిన విషయమే. అయితే కమ్యూనిస్టులు ఏ కారణంచేత శ్రీమతి అరుణా ఆసఫాలీ పేరును ఢిల్లీ మేయర్ స్థానానికి ప్రతిపాదించడానికి ఇష్టపడి వుంటారు? ఏ ఇతర అభ్యర్థినీ ఎందుకు బలపరచదలుచుకోలేదు?

ఆల్డర్మన్ స్థానానికి కమ్యూనిస్టులుఅరుణా ఆసఫాలీ అభ్యర్థిత్వాన్ని బలపరచడంతో పాటు, ప్రత్యేకించి తమ అభ్యర్థిని కూడా నిలుచోపెడుతున్నారు. ఈ ఎత్తు ఫలిస్తే ఆల్డర్మన్ స్థానానికి ఒక పూర్తి కమ్యూనిస్టును గెలిపించిన వారవుతారు; తమకు విశ్వాస పాత్రురాలైన మరొక అభ్యర్థినికి స్థానం సాధించిన వారవుతారు. ఎనభైమంది సభ్యులున్న పురపాలక సంఘంలో ఒక్క ఆల్డర్మన్ స్థానాన్ని సాధించడమే అనుమానాస్పదమైన పరిస్థితులలో ఈ ఎత్తువల్ల రెండుస్థానాలను సాధించిన వారవుతారు.

కాంగ్రెవారు, కమ్యూనిస్టులూ కలిసిపని చేస్తేనే అది సహజీవనమనిపించుకుంటుంది; కాంగ్రెస్ దృష్టిలో మతవాదులైన జనసంఘంలో అది అసంభవం.

ఇక పోతే స్వతంత్రుల విషయం; వీరు ఎన్నికల రంగంలో కాంగ్రెస్‌వాదుల మీద దెబ్బతీసి ఓడించారు; కాంగ్రెస్‌వాదులు పౌరసభాసలిలో వీరిమీద దెబ్బతీసి కసి తీర్చుకుంటారు. ★